JANA SAINYAM
# జనసైన్యం
ప్రజల పక్షం జనసైన్యం
తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 326 15 బుధవారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# బుర్ర లేనిది కేటీఆర్ కే

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**జనసైన్యం సిటి**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ డ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం రోజున గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ.. కేటీఆర్ కరీంనగర్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గౌరవ ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ బురద చల్లడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి గారికి బుర్రలేదని కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, అసలు బుర్ర లేనిది కేటీఆర్ కే అని అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అతని వరుస వైఫల్యాలే ఇందుకు నిదర్శనమన్నారు. నాడు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కాసుల వర్షం కురిపించుకున్న బీఆర్ఎస్... నేడు అదే ప్రాజెక్టును కరువుతో మూడు పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేసేందుకు మూడు మాసాల కాలం మంత్రి పదవి కావాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అతని హయాంలోనే కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణం మరియు కట్టిన నిర్మాణం కుంగిపోవడం జరిగిందన్నారు. ఇది విస్మరించి మరో సారి మంత్రి పదవి కావాలని అడగడం అడుగు..బొడుగుగా ఉన్న పెండింగ్ వసూళ్ల కోసమే అని అర్థమవుతోందని విజయరమణ రావు ఎద్దేవా చేశారు. తుమ్మిడి హెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేస్తే ఎంతో ప్రయోజనంగా ఉండేదని, పంతాలకు, పట్టుదలకు, అక్రమార్జనకు పోయి గోదావరి నది మీద ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. నిర్మించిన మూడేళ్లకే మూడు బ్యారేజీలు ఎందుకు గ్యారేజీలుగా మారాయో బీఆర్ఎస్ సమాధానం చెప్పడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, ఎల్ ఎం డి ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సుమారు 6 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు అందిస్తోందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు దూర దృష్టితో అప్పట్లో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఎప్పటికీ లైఫ్ లైన్ గా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్మించిన మూడు బ్యారేజీలు ఎందుకు కూలిపోయాయి ఇప్పటికైనా సమాధానం చెప్పాలని విజయరమణ రావు డిమాండ్ చేశారు. కన్నెపల్లి పంపు హౌస్ నుండి మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయడం వల్ల పెను ప్రమాదం పొంచి ఉందని అధికారిక ఇంజనీరింగ్ నిపుణులు పేర్కొనడం వల్లే ప్రభుత్వం తగిన విధంగా నడుచుకుంటూ ఉందని అన్నారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోని బీఆర్ఎస్ ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని మొసలి కన్నీళ్లు కారుస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఏది ఏమైనా ఎన్ డి ఎస్ ఏ తుదపరి నివేదికల ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మార్కెట్ చైర్మన్ ఆకుల నర్సయ్య, కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యుగేందర్



**జనసైన్యం సిటి**
కరీంనగర్ జిల్లా అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) నూతన కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా అధ్యక్షులు: పోలోజు రంజిత్, కార్యదర్శి: బ్రాహ్మణపల్లి యుగంధర్. వర్కింగ్ ప్రెసిడెంట్ : కసి బోసుల సంతోష్ చారి .లి ఉపాధ్యక్షులు :మ్యాకల రమ్య, మచ్చ రమేష్ , సహాయ కార్యదర్శులు. కాల్వ శ్రీనివాస్ యాదవ్,చెంచల మురళి , కోశాధికారి చెంచల రవి, లతోపాటు 25 మందితో కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని ఉద్దేశించి ధర్మేంద్ర మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో యువజన సంఘాన్ని ప్రతి గ్రామంలో బలోపేతం చేసి యువజన హక్కుల సాధన కోసం యువతను కదిలించాలని, గ్రామ గ్రామన యువజన సంఘాన్ని నిర్మించి రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీల సాధన కోసం, నిరుద్యోగ భృతి,ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం యువతను చైతన్యపరిచి పోరాటాల వైపు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో యువత కోసం ప్రత్యేక యువజన కేంద్రాలు ప్రభుత్వ కోచింగ్ సెంటర్లు ఉద్యోగ మార్గదర్శక కేంద్రాలు నైపుణ్యాభివృద్ధి సంస్థలు ఏర్పాటు కోసం పోరాటాలు చేయాలని సమగ్ర యువజన విధానం అమలు కోసం పోరాడాలన్నారు.

## మున్సిపల్ ఏఈ ఇంట్లో లభించిన భారీగా నగదు



**జనసైన్యం సిటి**
రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఏఈ.. ఇంట్లో రూ.32.31 లక్షల నగదు స్వాధీనం.పెద్దపల్లి: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్గా పనిచేస్తున్న కల్లేపల్లి సతీష్ కుమార్ను తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం లంచం తీసుకుంటుండగా రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు.ఏసీబీ తెలిపిన వివరాల ప్రకారం.. తెనుగువాడలో హిందూ శ్మశానవాటిక, కూనారం రోడ్డులో శ్మశానవాటిక అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1.22 కోట్ల తుది బిల్లును టీయూఎఫ్ఐడీసీ , హైదరాబాద్కు పంపించేందుకు అధికారిక అనుకూలం కల్పించడానికి ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.నిందితుడి వద్ద నుంచి రూ.2 లక్షల లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయన నివాసంలో నిర్వహించిన సోదాల్లో లెక్కల్లో చూపని రూ.32,31,900 నగదు కూడా స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి కరీంనగర్లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.



నరహరి విశాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు



పద్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు



విష్ణు వర్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి



**జనసైన్యం సిటి**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటి ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అరెస్టు చేసి సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ సంక్షేమ రంగానికి న్యాయం చేయడంలో విఫలమయ్యారని, వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లు అనేక సమస్యలతో కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో 5 స్టార్ హోటల్ తరహాలో భోజనం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించి సంవత్సరం గడుస్తున్నా, ఇప్పటివరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు.కరీంనగర్ జిల్లాలోని అనేక సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాల్లో కనీస వసతులు లేకుండా కొనసాగుతున్నాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో విద్యార్థులకు హాస్టల్ వసతి లేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కరీంనగర్‌లో నూతన కళాశాల హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు.రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా సహాయ కార్యదర్శి



భోగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, రోహిత్, నరేష్ గర్ల్స్ కన్వీనర్ మానస, నాయకులు జాన్సన్, సిద్దు, రాహుల్, రిషి, అభి, అర్ఫాన్, ఓంకార్ నాయకులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**జనసైన్యం సిటి**

నగరంలోని రెండవ డివిజన్ తీగల గుట్టపల్లెలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఓటరు SIR (Special Intensive Revision) కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహణను పరిశీలించిన మేయర్, బూత్ స్థాయి అధికారులు (BLOలు) ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అనర్హుల పేర్ల తొలగింపు, మార్పులు, చేర్పుల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలకు ఓటరు నమోదు, మార్పులు, చిరునామా సవరణ తదితర అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ అధికారులు, బీఎల్ఓలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్ర ఏర్పాట్లను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ చిత్రానికి మిశ్రా



**జనసైన్యం సిటి**

16 జూలై 2026 రోజు కరీంనగర్ పురవీధుల్లో తలపెట్టిన జగన్నాథ రథయాత్రకు కావలసిన అన్ని ఏర్పాట్లను పెద్దఎత్తున చేస్తున్నామని జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు వివరించారు. ఈ రోజు జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ అధ్యక్షులు కన్నా కృష్ణ నేతృత్వంలో సభ్యులు కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసి ఆహ్వాన పత్రం అందజేసిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేసి తాను కూడా పాల్గొంటానని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో కరీంనగర్ హిందూ సమాజం వేల సంఖ్యలో పాల్గొనే ఈ రథయాత్రకు జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరిస్తున్నారని కమిటీ సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. రథయాత్ర ప్రారంభోత్సవంలో మహాశక్తి దేవాలయానికి మధ్యాహ్నం 1 గంటకు రావలసిందిగా కమిటీ కోరగా అంగీకారం తెలిపారు. ఈ సమావేశంలో జగన్నాథ రథయాత్ర కమిటీ పక్షాన కన్న కృష్ణ, డాక్టర్ ఎల్ రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, రాళ్లబండి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని కలెక్టర్‌ను ఆహ్వానించారు.

## 4 లేబర్ కోడ్స్ రద్దు కై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు






**జనసైన్యం సిటి**

కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ 4. లేబర్ కోడ్స్ ను తీసుకురావడం జరిగినది ఉద్యోగ, కార్మిక వర్గానికి వ్యతిరేకమైన కోడ్స్ ను రద్దు చేసేంతవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని బద్దం ఎల్లారెడ్డి భవన్ గణేష్ నగర్ కరీంనగర్ లో జరిగిన ఏఐటియుసి కరీంనగర్ జిల్లా సమితి ఐదవ మహాసభలో పలు తీర్మానాలు చేయడం జరిగినది. భవిష్యత్తులో అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పైన మరియు కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం, పెన్షన్ సౌకర్యం, కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్స్ పైన భవిష్యత్తులో పోరాటాలు,ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని మహాసభలో నిర్ణయించడం జరిగినది. అనంతరం జిల్లా నూతన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా కాసెట్టి లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులుగా కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షులుగా జంగా తిరుపతి యాదవ్ ,బెజ్జంకి కాళిదాస్ , కిమ్మసారపు శ్రీనివాస్, వెల్దండి దామోదర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా టేకుమల సమ్మయ్య, సహాయక కార్యదర్శులుగా పిట్టల సమ్మయ్య, డి రజిత, పిట్టల శ్రీనివాస్, కే రజిత, కదారి బీరయ్య, కోశాధికారిగా చిట్ల నిఖిల్, తోపాటు జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులుగా, 20 మందిని ఏఐటీయూసీ కరీంనగర్ జిల్లా సమితి ఐదవ మహాసభల్లో ఎన్నుకోవడం జరిగినది.

## రాబోయేది తెలంగాణలో బిజెపి సర్కారే



**జనసైన్యం సిటి**

మానకొండూరు మండల కేంద్రంలోని పద్మావతి కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరచారి హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, రాబోయే పార్టీ కార్యక్రమాలు, శక్తి కేంద్రాలు, బూత్ కమిటీల బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై ఆయన సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, రాబోయే కార్యాచరణ, ప్రజా సమస్యలు మరియు ఇతర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు రాపాక ప్రవీణ్,ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అప్పని తిరుపతి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మియపురం లక్ష్మణచారి, ప్రధాన కార్యదర్శులు శీలం కుమార్, బాషబోయిన ప్రదీప్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అవుదారి విజయ మండల మోర్చాల అధ్యక్షులు, మండల పదాధికారులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నైపుణ్య యువతే ప్రపంచ ఉజ్వల భవిత

డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

(15 జూలై "ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం" సందర్భంగా)



ప్రపంచంలోని 8.2 బిలియన్ల జనాభాలో 15 నుంచి 24 ఏండ్ల వయస్సు కలిగిన యువత జనాభా 1.22 బిలియన్లు (దాదాపు 15.4 శాతం) ఉన్నారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 78 శాతం అనగా 6.4 బిలియన్లు ఉన్నారు. నేడు భారత జనాభా 1.46 బిలియన్లు ఉన్నది. ఇందులో 15 నుంచి 29 ఏండ్ల యువత జనాభా 40 శాతం వరకు ఉన్నది. మన దేశంలో 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 96.1 కోట్లు (లేదా 0.961 బిలియన్లు), అనగా 68 శాతం వరకు ఉన్నది. ఇండియాలో 15 ఏండ్ల లోపు జనాభా 24 శాతం, 64 ఏండ్లు దాటిన వారి జనాభా 7 శాతం వరకు ఉన్నది. ఇతర దేశాలతో పోల్చితే భారత జనాభా సగటు వయస్సు చాలా తక్కువగా 28.8 ఏండ్లు మాత్రమే ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 49.9 ఏండ్లు ఉన్నది. అందువల్లనే ఇండియాను "యువ భారత్" అని, జపాన్‌ను "ఓల్డ్ జపాన్" అని పిలుస్తున్నాం. యువత జనాభా అధికంగా ఉండడం వల్ల రాబోయే రోజుల్లో విశ్వ దేశాల్లో భారత్ ముందుండా తన సత్తాను గట్టిగా చాటుకోనున్నది.

### దేశాభివృద్ధికి నైపుణ్య యువతే పునాది:

యువత అధికంగా ఉండడంతో పాటు ఆ యువత నైపుణ్య విద్యను పొందింతే భారత భవిత ఉజ్వలంగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అధిక యువ జనాభా కలిగిన యువ భారతాన్ని పలు సవాళ్లు కూడా వెంటాడుతున్నాయి. నేడు పరిశ్రమ ఆశిస్తున్న నైపుణ్యాలకు, నేటి మన యువత కలిగి ఉన్న నైపుణ్యాలకు మధ్య వ్యత్యాసం లేదా గ్యాప్ అధికంగా ఉండడంతో మన యువ శక్తి దేశాభివృద్ధికి అంతగా వినియోగపడడం లేదు. యువతలో అవసర నైపుణ్యాలు కొరవడితే నిరుద్యోగం పెరగడం, తక్కువ స్థాయి ఉద్యోగాలు చేయడం లాంటి ప్రతికూల ఫలితాలు వెక్కిరిస్తున్నాయి. తగిన నైపుణ్యాలు లేని యువతతో నిరుద్యోగ సమస్యలు పెరిగి సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, సమానత్వ భావనలు పలుచబడతాయి. పౌర సమాజ సుస్థిరాభివృద్ధికి, ఆరోగ్యకర సమాజ స్థాపనకు నైపుణ్య యువత మాత్రమే పునాది అవుతారు. బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సిలు) లేదా పరిశ్రమలు కోరుతున్న నైపుణ్యాలను నేటి విద్యాలయాలు బోధిస్తూ, తగు శిక్షణలు ఇవ్వాలి.

### ఏఐ, డిజిటల్ నైపుణ్యాల్లో యువత సాధికారత:

2014లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 15 జూలై రోజున "ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం (వరల్డ్ యూత్ స్కిల్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది. నేడు మనం 11వ ప్రపంచ యువత నైపుణ్యాల దినం జరుపుకుంటున్న వేళ 2026 ఇతివృత్తంగా "భాగస్వామ్య భవిష్యత్తు కోసం ఆధునిక నైపుణ్యాలు (స్కిల్స్ ఫర్ ఏ షేర్డ్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేడు ప్రపంచం 4వ పారిశ్రామిక విప్లవం సాకారం కావడానికి "ఏఐ, సాంకేతిక, వృత్తి విద్య మరియు శిక్షణ" రంగాలు నడుం బిగిస్తే నేటి యువత రేపటి పరిశ్రమలో పనిచేయడానికి సిద్ధం అవుతారు. నేడు ఏఐ రంగం ప్రపంచాన్ని శాసిస్తున్నది. మన జీవితాలు, లెర్నింగ్, చేసే పనులను ఏఐ నిర్ణయించనున్నది. పరిశ్రమ కోరుకున్న నైపుణ్యాల్లో మాత్రమే మన యువతను సదా సిద్ధం చేయాలి.

నైపుణ్య యువతతో సమాజ శాంతి, సమ్మిళిత సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయని నేటి విద్యాలయాలు, ప్రభుత్వాలు, యువత, పౌర సమాజం, పాలసీ తయారు చేసే వారు గట్టిగా నమ్మాల్సిన అగత్యం ఏర్పడింది. ఉత్తమ వృత్తి శిక్షణ, ఏఐ నైపుణ్యాల్లో వృద్ధి, డిజిటల్ సాధికారత వంటి అంశాల్లో యువత దృష్టి పెట్టాలి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మన చదువులు కొనసాగాలి. ఉత్తమ శ్రేణి బోధనలు, అవసర మౌళిక వసతులు, నైపుణ్యాల వృద్ధికి తగిన నిధులను వెచ్చించడం, నాణ్యమైన విద్యా బోధనలు నేటి తక్షణ కర్తవ్యం అని మరువరాదు. నేటి యువత నాణ్యమైన నైపుణ్య విద్యను పొందితే మన యువశక్తి దేశానికి వరంగా మారుతుంది. యువతలో నైపుణ్యాలు కొరవడితే యువ శక్తి శాపంగా మారి, అశాంతికి ఆజ్యం పోస్తుంది. మన యువతను నైపుణ్య శక్తిగా మార్చుదాం, అగ్ర రాజ్యాల సరసన సగర్వంగా నిలబడదాం.

# బస్తీ దవాఖాన పరిశీలించిన పొన్నం ప్రభాకర్



**జనసైన్యం సిటి**

జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ వినాయకనగర్ లో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో కలిసి బస్తీ దవాఖాన పరిశీలించిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంకా అలా, డిఎంహెచ్ వో శ్రీనివాస్ మెడికల్ ఆఫీసర్ డా,, ప్రియాంక .

బస్తీ దవాఖాన లో రోగులకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు..బస్తీ దవాఖాన లో ప్రతి రోజు 100-150 ఓపీ వస్తుందని మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు.. దవాఖాన లో ఓపీ సంఖ్య పెంచాలని రోగుల పట్ల దయనీయంగా వ్యవహరించాలని సూచించారు..స్వయంగా షుగర్ టెస్ట్ , బ్లడ్ టెస్ట్ ,బీపీ టెస్ట్ చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్..బస్తీ దవాఖాన లో రోగులకు అవసరమైన అన్ని రకాల పరీక్షలు లేదు అనకుండా చేయాలని అధికారులను ఆదేశించారు..బస్తీ దవాఖాన లో చికిత్స సౌకర్యాలు మెరుగుపరిచి ప్రజల్లో నమ్మకం కలిగించే హైదరాబాద్ లో ఉన్న 169 బస్తీ దవాఖాన లకు ప్రత్యేక అధికారులను నియమించామని వారు బస్తీ దవాఖాన లో విజిట్ చేసి రోగుల కు అందుతున్న చికిత్స ,హాస్పిటల్ మౌలిక సదుపాయాలు, ఓపీ సంఖ్య పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఒక నివేదిక అందించాలని ఆదేశాలు..హైదరాబాద్ బస్తీ దవాఖాన లు రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండేలా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వద్ద అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు..

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

హైదరాబాద్ లో ఉన్న 169 బస్తీ దవాఖాన లో హైదరాబాద్ జిల్లాలో పని చేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు ,జిల్లా కలెక్టరేట్ అధికారులు ప్రజా ప్రతినిధులు ఇంచార్జి గా వేసుకొని ఒక్కో బస్తీ దవాఖాన ను పరిశీలించి చికిత్స వివరాలు,మౌలిక సదుపాయాలు ప్రభుత్వం తరుపున అన్ని రకాల అవసరమైన చర్యలు తీసుకొని పేద ప్రజలకు బస్తీ దవాఖాన లు మరింత ఉపయోగపడేలా చర్యలు తీసుకోవడం జరిగింది..నేను బోరబండ వినాయక నగర్ బస్తీ దవాఖాన అబ్జర్వ ర్ గా విజిట్ చేశా ఇక్కడ ఒక స్టాఫ్ నర్స్ ఖాళీగా ఉందనీ తెలిపారు.. బస్తీ దవాఖాన లో అభివృద్ధి కి ఒక ఫార్మాట్ ఇచ్చాం.. అవసరమైన మౌలిక సదుపాయాలు,మందుల కొరత లేకుండా తీసుకోవాల్సిన చర్యలు బస్తీ దవాఖాన లు బాగా పని చేసేలా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలి.బస్తీ దవాఖాన లో ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన సమస్యల పరిష్కారానికి కల్పించడానికి ముఖ్యమంత్రి వద్దకి సమస్య పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటాం..బస్తీ దవాఖాన ల అభివృద్ధి కి జిల్లా కలెక్టర్,ఎహ్హ్రశీ,మున్సిపల్ కమిషనర్ కి నాకు ఎలాంటి కాగితం ఇచ్చిన .హైదరాబాద్ ఇందిరమ్మ క్యాంటీన్ లో ఇస్కాన్ వాళ్ళతో కలిపి బ్రేక్ ఫాస్ట్ , లంచ్ అందిస్తున్నాం.. అందరూ చాలా బాగుంది అంటున్నారు..బలమైన ఆహారం ఇస్తున్నారా లేదా అని ప్రాపర్ గా చెక్ చేయవచ్చు..జిల్లా అధికారులతో ఇంచార్జి మంత్రి గా బస్తి దవాఖాన లు , ఇందిరమ్మ క్యాంటీన్ లపై ఈ కార్యక్రమం తీసుకున్నాం..రాబోయే వర్షాకాలం సీజన్ లో ఎలాంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అన్ని బస్తి దవాఖాన లు సిద్ధంగా ఉన్నాయి..

# హిత శత్రువు !



రాముడి చేతిలో కోదండం
కన్నయ్య కరంలో సుదర్శన చక్రం
భీముడి హస్తంలో భారీ గదా
పరశురాముడి చేతిలో గొడ్డలి
అర్జునుడి చేతిలో గాండీవం
వృద్ధుడి మూడో హస్తం చాదస్తం
నడవంత్రపు నరుడి అరచేతిలో..
మొలిచె ఆరో అంగమైంది స్మార్ట్‌ఫోన్ !
చిన్నారుల అరచేతులోనూ..
తిష్టవేసింది ఆప్త శత్రువు
నాడు పుస్తకం హస్తభూషణం..
నేడు చరవాణే హస్తభూషణం
డిజిటల్ ఫోన్ చేతిలో లేనిదే
ముద్ద దిగనని మారం చేస్తోంది
మానవుడి మతి పోగొట్టేస్తోంది
నేడు ఆరో అంగం వచ్చి చేరింది !
రామణుడికి పది తలకాయలు..
ప్రపంచ బలశాలి సెల్‌ఫోన్‌కు..
వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్..
లాంటి తలకాయలు ఎన్నో ఎన్నెన్నో..
సోషల్ మీడియా వ్యసనాలు..
భావోద్వేగ భస్మాసుర హస్తాలు
అరిష్టాన్ని ఆలింగనం చేసుకోవద్దు
మానసిక రుగ్మతల ఆహ్వానిచొద్దు !
పరిమితిలో వాడితేనే ప్రగతి..
అవసరానికి వాడితే అభివృద్ధి
దుర్వినియోగం చేస్తే మానసిక రోగి
వెర్రితలలు వేస్తే వ్యక్తిత్వ అధోగతి
తెలివిగా వాడితే ఆప్తమిత్రుడు
అతి చేస్తే గతి చెడగొట్టే శత్రువు
క్షణం దూరమైతే శ్వాస ఆగుతుంది
వరమో, శాపమో తెలియని దుస్థితి !

మధుపాళీ

## రేకొండ గ్రామ పంచాయతీలో అక్రమాలపై విచారణ కోరుతూ కలెక్టర్‌కు వినతి




**జనసైన్యం సిటి**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ పంచాయతీలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, నిధుల దుర్వినియోగం, పారదర్శకత లోపం, గ్రామసభల నిర్వహణలో నిర్లక్ష్యం తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ రేకొండ గ్రామ ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో గ్రామసభలను చట్టప్రకారం నిర్వహించడం లేదని, గ్రామసభ తీర్మానాలు ప్రజలకు వెల్లడించడం లేదని, పంచాయతీ ఆదాయం--వ్యయ వివరాలు, జేసీబీ పనులు, ట్రాక్టర్ వినియోగం, చెట్ల నరికివేత, పన్నుల వసూళ్లు, బ్యాంకు లావాదేవీలు, విద్యుత్ బిల్లులు, అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు, వౌచర్లు, ప్రభుత్వ నిధుల వినియోగంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. అలాగే గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించి, అన్ని రికార్డులను స్వాధీనం చేసుకుని ప్రత్యేక విచారణ నిర్వహించాలని, అక్రమాలు రుజువైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. "ప్రజల సొమ్ముతో నడిచే గ్రామ పంచాయతీలో ప్రతి రూపాయి ఖర్చుకు లెక్క ఉండాలి. ప్రజలకు సమాచారం ఇవ్వకుండా పాలన సాగించడం సరైంది కాదు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి" అని ఫిర్యాదుదారులు కోరారు.

## గంగాధర లో నూతన డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అవకాశం

**జనసైన్యం సిటి**

**2026-27 విద్యా సంవత్సరంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం గారి సహకారంతో ప్రారంభించబడిన నూతన డిగ్రీ కళాశాల ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడుతుంది. ఈ డిగ్రీ కళాశాలలో బీకా,బీజశీఎ,బీూష కోర్సులకు ప్రవేశాలకు అవకాశం కలదు. మంగళ వారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తగు వసతులను మరియు గదులను కేటాయించి, వెంటనే డిగ్రీ తరగతులను ప్రారంభించాలని తెలిపారు. సమీప ప్రాంతాల ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో గంగాధర కళాశాలలు ఇతర కళాశాలకు పోటీగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర తహసిల్దర్ శ్రీమతి రజిత, ఎంపీడీవో రాము మరియు ఇంటర్ విద్యాది కారి ఎ. ఆంజనేయరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రామకృష్ణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సత్యనారంజనేయ, సర్పంచ్ వేముల భాస్కర్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.**

# పూరీ పురవీధుల్లో జగన్నాథుడి పవిత్ర రథోత్సవం

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి

(16 జూలై 2026 రోజు పూరీ పురవీధుల్లో నిర్వహించే "జగన్నాథ రథయాత్ర" సందర్భంగా)



జగన్నాథ్ అంటే 'విశ్వ ప్రభువు' అని అర్థం చేసుకుంటున్నాం. జగత్తును పాలించే జగన్నాథుడు కొలువైన పుణ్యక్షేత్రంగా పూరీని దర్శించుకుంటున్నాం. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన వేడుకగా రథోత్సవం అనేక వేల సంవత్సరాలకు ముందే 12వ శతాబ్దంలో మొదలైందని విశ్వసిస్తారు. బ్రహ్మ, స్కంద, పద్మ పురాణాల్లోనే రథయాత్ర గురించి స్పష్టం చేయబడింది. ఏ ఆలయ గర్భగుడిలోని ప్రతిష్టించిన విగ్రహాలను కదపకుండా ఊరేగింపుల్లో ఉత్సవ విగ్రహాలను మాత్రమే వినియోగిస్తారు. కానీ పూరీ క్షేత్రంలో సాక్షాత్తు గర్భగుడిలో ఉన్న దేవుళ్లను బయటకు తీసి రథయాత్రకు సిద్ధం చేస్తారు. ప్రతి ఏట మూడు కొత్త రథాలను తయారు చేసి రథయాత్రకు వాడతారు. ప్రతి ఏట ఒడిసాలోని పూరీ పుణ్య క్షేత్రంలో ఘనంగా నిర్వహించే "జగన్నాథ రథయాత్ర"కు లక్షలాదిగా భక్తులు హాజరు కావడం, రథాన్ని లాగడం, రథ చక్రాలను స్పర్శించడం, బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడిని కనులారా దర్శించుకోవడం ఓ ప్రత్యేక ఆచారంగా వస్తున్నది. అత్యంత పురాతనమైన, వైభవమైన, ఆధ్యాత్మికమైన రథయాత్రను ప్రపంచవ్యాప్తంగా అనేక దేశ విదేశీ నగరాల్లో కూడా ఘనంగా నిర్వహించడం చూస్తున్నాం. ఈ కాలాతీత సంప్రదాయం కరుణ, సమానత్వం, వినయం, దైవ కృప అందరికీ అందించడాన్ని ఈ యాత్ర సూచిస్తుంది. కుల, మత, వర్గ, జాతీయత అనే అడ్డంకులు లేకుండా అన్ని వర్గాల భక్తులు జగన్ననాథథుడి దీవెనలు పొందడానికి సమాన అవకాశాలను కల్పించడం ఈ రథయాత్ర ప్రత్యేకం. రథంపై కొలువైన జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలను దర్శించుకోవడం, రథం తాడు లాగడం, భగవంతుడి పవిత్ర నామాలను జపించడం వంటి సత్కార్యాలు ఈ రథయాత్రకు మాత్రమే ప్రత్యేకం.

**16 జూలై 2026న పురవీధుల్లో జగన్నాథ రథోత్సవం:**

జగన్నాథ రథయాత్ర వార్షిక వేడుక పూరీలో ప్రతి ఏట ఆషాడంలో అమావాస్య ద్వితీయ తిథి వేళ (రెండవ రోజున) 16 జూలై 2026న ప్రారంభం అవుతుంది. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర మూర్తులను అందంగా అలంకరించిన రథయాత్రను భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ రథయాత్రలో స్వామివారు 16 జూలై రోజున 3 కిమీ దూరంలో ఉన్న గుండిచా ఆలయానికి చేరి, అక్కడ ఏడు రోజుల పాటు విశ్రాంతి తీసుకొని, బహుదా యాత్ర లేదా తిరుగు ప్రయాణంలో 24 జూలై 2026 రోజున తిరుగు ప్రయాణం నిర్వహించడంతో రథయాత్ర ప్రధాన ఘట్టం పూర్తి అవుతుంది. పూరీలోని రథయాత్రలో శ్రీ జగన్నాథుని రథం గరుడ దివజం (45 అడుగుల ఎత్తుతో 16 చక్రాల నందిఘోష రథం), సోదరుడు బలభద్రుని తాళ ధ్వజం, సోదరి దేవి సుభద్ర రథం దేవదాలన (దర్ప) రథం అనే మూడు రథాలు శ్రీ మందిరం శిఖరంలో దేదీప్యమానంగా కదులుతున్నట్లు కనుపిస్తాయి, కళ్లకు వీనుల విందులను వడ్డిస్తాయి. పూరీలో నిర్వహించే జగన్నాథ రథయాత్ర 16 జూలై 2026ను పురస్కరించుకొని దేశ విదేశీ నగర పురవీధుల్లో కూడా పెద్దఎత్తున బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించడానికి ఇస్కాన్ రాధా గోవింద మందిరాలు, ఆయా నగరాల జగన్నాథ రథయాత్ర కమిటీ సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యాత్రలో వందల మంది కళాకారుల ప్రదర్శనలు, భజనలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు లాంటివి దారి పొడుగునా కొనసాగుతాయి. గమ్యస్థానం చేరిన జగన్నాథుడికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించిన తర్వాత ప్రవచనాలు కొనసాగుతాయి.

**జగన్నాథ రథయాత్ర వెనుక ఆసక్తికర చరిత్ర :**

పౌరాణిక కథల ప్రకారం, జేష్ఠ్య పూర్ణిమ నాడు జగన్నాథుడి జన్మదిన వేడుకలు జరుగుతాయి. ఈ పవిత్రమైన రోజున జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలకు ఆలయ సమీపంలో 108 కలశాల జలంతో పవిత్ర స్నానం చేయిస్తారు. ఈ స్నానం వల్ల స్వా మివారు అనారోగ్యానికి గురి అవుతారు. ఈ అనారోగ్యం వల్ల స్వామివారిని 15 రోజుల పాటు ఒక ప్రత్యేక గదిలో ఉంచి చికిత్స అందిస్తారు. ఈ సమయంలో ఆలయ ప్రధాన అకర్చకులు, వనమూలికలు అందించే రాజవైద్యులు తప్ప మరెవ్వరూ ఆ గదిలోకి అనుమతించబడరు. 15 రోజుల (అణసర కాలం) పాటు స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వరు. ఆ తర్వాత ఆషాఢ విదియ నాడు "ఛేరా పహరా" అనే ప్రత్యేక ఆచారం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పూరీకి చెందిన గజపతి రాజు బంగారు పోరకతో రథాల మండపాన్ని శుభ్రం చేస్తారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత భక్తులు రథాలను లాగడం ప్రారంభించి గుడించా ఆలయానికి తీసుకు వస్తారు. ఇక్కడ ఏడు రోజులు విశ్రాంతి తీసుకొని 9వ రోజు తిరుగు ప్రయాణం చేస్తారు.

పూరీ జగన్నాథ రథయాత్ర కేవలం ఒక అద్భుతమైన ప్రజా ఉత్సవమే కాదు, ఇది సృష్టి కర్తకు, భక్తుడికి గాఢమైన సాన్నిహిత్యాన్ని వీక్షించడానికి ఒక ఆహ్వానంగా తీసుకోవాలి. రథయాత్ర దర్శనంతో సర్వపాపాలు నశించి, మరణానంతరం మోక్షం లభిస్తుందనా సనాతన ధర్మం బోధిస్తున్నది. జగన్నాథ రథోత్సవ రూపంలో జగన్నాథుడు అందరికీ దర్శనమిస్తూ, తన లీలల ద్వారా మానవాళికి దివ్య సందేశం ఇస్తున్నాడు. పుట్టిన వారికి మరణం అనివార్యమని, సుఖదుఃఖాలు సహజమని, అనారోగ్యాలు తప్పవని, చికిత్సలు అవసరమని, మానవ జన్మ గొప్పదని, మంచి పనులు చేయాలని, సత్ప్రవర్తనను కలిగి ఉండాలని, చెడును విసర్జించాలని, మంచి వారితో స్నేహం చేయాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని లోకానికి జగత్తుకే నాథుడు చాటుతున్నారు. స్వామి చూపిన బాటలో మనందరం నడుస్తూ, మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం.

జై జగన్నాథ్ ; జై బలదేవ్ ; జై సుభద్ర.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**జనసైన్యం సిటి**




తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయలు విడుదల చేసే వరకు ఏఐఎస్ఎస్ పోరాటం ఆగదని రేవంత్ రెడ్డి విద్యాశాఖ, హోం శాఖ తన వద్ద పెట్టుకొని విజ్ఞాన సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులు చేస్తూ నియంతల పాలిస్తున్నాడని అక్రమ అరెస్టులతో ఉద్యమాల ఆగమని ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ హెచ్చరించారు

ఈరోజు ఏఐఎస్ఎఫ్, వామాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, సర్టిఫికెట్ కోసం విద్యార్థులను ఫీజుల కోసం వేధించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ చలో సచివాలయం కార్యక్రమానికి పిలుపునిస్తే కరీంనగర్ నగరంలో పోలీసులు ఇంటికి వచ్చి మరి ముందస్తు అరెస్టులు చేశారని, కాంగ్రెస్ పార్టీ 30నెలల పాలనలో పూర్తిగా కష్టపడి పోయిందని, రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన వద్ద పెట్టుకొని విద్యారంగా నిధులు ఇవ్వకుండా, పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తి వేసే కుట్ర చేస్తున్నారని , అందాల పోటీలకు, ఫుట్బాల్ పోటీలకు, ఢిల్లీ పర్యటనలకు, కేరళ ఎన్నికలకు ఉన్న నిధులు విద్యార్థులు చదువులకు ఎందుకు లేవని, విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్తే యాజమాన్యాలు డబ్బులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని వేధిస్తే విద్యార్థులు తల్లిదండ్రులు విద్యా సంవత్సరం కోల్పోకుండా అప్పులు చేసి మరి ఫీజులు కట్టి సర్టిఫికెట్ తీసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే కళాశాలలో ఫీజులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు మొత్తం వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల, ఎమ్మెల్యే ల నివాసాలు ముట్టడిస్తామని హేమంత్ హెచ్చరించారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్ 9246966660






**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం




కామేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు



మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



కిరణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



## స్కాలర్‌షిప్ పరీక్షలో సెయింట్ జార్జ్ సిబిఎస్ విద్యార్థి ప్రతిభ




**జనసైన్యం సిటి**

కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE)లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి మణి అద్వైత్ ఏప్రిల్ నెలలో కరీంనగర్ లోని నందిని కాన్వెంట్ పాఠశాల నిర్వహించిన స్కాలర్‌షిప్ పరీక్షలో పాల్గొన్నాడు. ఈ పరీక్ష ఫలితాలను ఆదివారం విడుదల చేయగా, దాదాపు 400 మంది విద్యార్థులు పోటీ పడిన ఈ పరీక్షలో మణి అద్వైత్ ప్రథమ స్థానం సాధించి రూ.5,000 నగదు బహుమతిని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి విద్యార్థిని అభినందిస్తూ, ఈ విజయం ఒక్కరోజులో సాధించినది కాదని, ప్రతిరోజూ క్రమశిక్షణతో చదవడం, ఉపాధ్యాయులను సందేహాలు అడిగి నివృత్తి చేసుకోవడం, నిరంతర సాధన చేయడం వల్లే ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకోవడంతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కష్టపడి చదివితే మరెన్నో విజయాలు సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మణి అద్వైత్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



పద్మకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



ఉమాకి జన్మదిన శుభాకాంక్షలు



కాసెట్టి కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు

# ప్రజాస్వామ్యానికి ప్రాణం - ఓటు హక్కే



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన రాజకీయ హక్కు ఓటు హక్కు. అది కేవలం బ్యాలెట్‌పై ముద్ర వేసే అవకాశం మాత్రమే కాదు; అధికారాన్ని ప్రశ్నించే శక్తి, ప్రభుత్వాన్ని మార్చే అధికారం, రాజ్యాంగం ఇచ్చిన సమానత్వానికి ప్రతీక. అందుకే ఓటు హక్కును పరిరక్షించడం ఎన్నికల సంఘం మొదటి బాధ్యత. కానీ ఇటీవల దేశవ్యాప్తంగా చేపడుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియపై వ్యక్తమవుతున్న సందేహాలు, అభ్యంతరాలు, రాజకీయ వివాదాలు ప్రజాస్వామ్య ఆరోగ్యంపై ఆందోళన కలిగిస్తున్నాయి.

భారత రాజ్యాంగంలోని 325, 326 అధికరణాలు మతం, కులం, లింగం, ఆర్థిక స్థితి వంటి కారణాలతో ఎవరికీ ఓటు హక్కు నిరాకరించరాదని స్పష్టంగా పేర్కొన్నాయి. అంతేకాదు, 1988లో జరిగిన 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు. 1989 ఎన్నికల నుంచే అది అమల్లోకి వచ్చింది. ఆ నిర్ణయం వల్ల కోట్లాది యువత మొదటిసారిగా దేశ రాజకీయ ప్రక్రియలో భాగస్వాములయ్యారు. నేడు భారత ఎన్నికల వ్యవస్థలో యువ ఓటర్ల పాత్ర అత్యంత కీలకంగా మారింది.

ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం 2024 లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 96.9 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికగా అది నిలిచింది. దాదాపు 64 కోట్ల మంది ఓటు హక్కును వినియోగించారు. ఇంత విస్తృతమైన ఎన్నికల నిర్వహణ ప్రపంచ చరిత్రలోనే అపూర్వమైనది. అయితే అంత పెద్ద వ్యవస్థలో ఓటరు జాబితాల ఖచ్చితత్వం కూడా అంతే కీలకమైన అంశం.

మరణించినవారి పేర్లు తొలగించడం, ఒకే వ్యక్తి పేర్లు రెండుచోట్ల ఉంటే సవరించడం, చిరునామా మారిన వారిని నవీకరించడం అవసరమే. కానీ ఆ ప్రక్రియలో నిజమైన ఓటర్లు కూడా జాబితా నుంచి తొలగిపోతే అది కేవలం పరిపాలనా తప్పిదం కాదు; ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనగా మారుతుంది.

ఇటీవలి సంవత్సరాల్లో అనేక రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయన్న ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల సంఘం వీటిని సాంకేతిక సవరణలుగా వివరిస్తున్నప్పటికీ, ప్రతిపక్ష పార్టీలు, పౌరసంఘాలు పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒక ఓటరు తన పేరు జాబితాలో ఉందో లేదో ఎన్నికల రోజునే తెలుసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడితే అది వ్యవస్థ వైఫల్యానికి సంకేతం. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కోల్పోవడం అంటే పౌరసత్వానికి సంబంధించిన అత్యంత ముఖ్యమైన హక్కు కోల్పోవడమే.

ప్రత్యేక ఆందోళన కలిగించే అంశం వృద్ధులు, వలస కార్మికులు, నిరక్షరాస్యులు, గిరిజనులు, దివ్యాంగులు వంటి వర్గాల పరిస్థితి. ఆధార్, జనన ధ్రువీకరణ పత్రం, చిరునామా రుజువులు వంటి పత్రాలు అందుబాటులో లేని లక్షలాది మంది ఉన్నారు. ప్రభుత్వ అంచనాల ప్రకారం దేశంలో అంతర్గత వలస కార్మికుల సంఖ్య 45 కోట్లకు పైగా ఉంది. వీరిలో చాలామంది ఉద్యోగాల కోసం తరచూ ప్రాంతాలు మారుతుంటారు. అలాంటి వారికి ప్రతి సారి పత్రాలు సమర్పించడం సులభం కాదు. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా కఠినమైన ధ్రువీకరణ విధానాలు అమలు చేస్తే ఎక్కువ నష్టం సామాన్య పౌరులకే జరుగుతుంది.

భారత ఎన్నికల సంఘం ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయ ఎన్నికల సంస్థలలో ఒకటిగా ఎన్నో దశాబ్దాలుగా పేరు సంపాదించింది. కోట్లాది ఓటర్లతో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం చిన్న విషయం కాదు. అయితే విశ్వాసం ఒకసారి దెబ్బతింటే దాన్ని తిరిగి సంపాదించడం చాలా కష్టం. అందుకే ఎన్నికల సంఘం కేవలం నిష్పాక్షికంగా ఉండడమే కాదు, నిష్పాక్షికంగా కనిపించాలి కూడా. ప్రతి సవరణకు కారణం బహిరంగంగా వెల్లడించడం, అభ్యంతరాలు చెప్పేందుకు తగిన సమయం ఇవ్వడం, తిరస్కరణలకు స్పష్టమైన కారణాలు తెలియజేయడం వంటి చర్యలు తప్పనిసరి.

సాంకేతికతను ఉపయోగించడం అవసరమే. డిజిటల్ డేటాబేస్‌లు, కృత్రిమ మేధ, భౌగోళిక సమాచార వ్యవస్థలు ఓటరు జాబితాలను మరింత ఖచ్చితంగా రూపొందించగలవు.



కానీ చివరి నిర్ణయం మాత్రం మానవీయ దృక్పథంతోనే ఉండాలి. ఒక కంప్యూటర్ పొరపాటు వల్ల ఒక పౌరుడు ఓటు హక్కు కోల్పోతే ఆ నష్టాన్ని సాంకేతిక సమర్థతతో సమర్థించలేం.

భారత ప్రజాస్వామ్యం ప్రపంచానికి ఆదర్శంగా నిలవడానికి కారణం కేవలం ఎన్నికలు నిర్వహించడం కాదు; ప్రతి అర్హుడికి ఓటు వేసే అవకాశం కల్పించడం. రాజ్యాంగ నిర్మాతలు ఊహించిన ప్రజాస్వామ్యం సంఖ్యల ఆట కాదు; ప్రతి వ్యక్తి గౌరవాన్ని కాపాడే వ్యవస్థ. అందుకే "ఒక అర్హుడి పేరు పొరపాటున తొలగిపోవడం" కంటే "ఒక అనర్హుడి పేరు జాబితాలో ఉండడం" తక్కువ నష్టమని ఎన్నికల న్యాయశాస్త్రం చెప్పే సూత్రం ఇప్పటికీ ప్రాసంగికంగానే ఉంది.

ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సవరణల అసలు విజయాన్ని తొలగించిన పేర్ల సంఖ్యతో కొలవలేం. ఒక్క అర్హుడైనా తన ఓటు హక్కును కోల్పోకుండా చూసినప్పుడే ఆ ప్రక్రియ విజయవంతమైందని చెప్పాలి.

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అయితే, ఆ పునాదిని బలంగా ఉంచే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ఆ బాధ్యతను పారదర్శకతతో, రాజ్యాంగబద్ధతతో, మానవీయ దృక్పథంతో నిర్వర్తించినప్పుడే ప్రజల విశ్వాసం నిలుస్తుంది; ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది.

# ఏబీవీపీ కళాశాలల బంద్ విజయవంతం



**జనసైన్యం సిటి**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కళాశాలల బందులో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్, మోడల్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తరగతుల బహిష్కరించి బంద్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ాబీవీపూ నగర కార్యదర్శి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట రెండు లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు, గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు. ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్ . జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ చరణ్. నగరఉపాధ్యక్షులు సంతోష్. అంజి. నగర సంయుక్త కార్యదర్శి రంజిత్. మహిళా కన్వీనర్ శిరీష మహిళా కో కన్వీనర్ అశ్విని మిషన్ సాహసి కో కన్వీనర్ ప్రసన్న . శరత్. కుమార్ .శ్రావణ్. రామ్ చరణ్ .పూర్ణచందర్ .తదితరులు పాల్గొన్నారు.

# వానదేవుడా కరుణించు



వానలు లేక పొలాలు ఎండి నేర్రెలిచ్చిన నేలలు
వర్షం పలకరిస్తే నేల తల్లి పులకరిస్తుదని
ఆకాశం
వైపు ఎదురు చూస్తున్న రైతులు...
భగ భగ మండే ఎండలకు
రైతన్నకంట్లో కన్నీరు ఇంకి పోయి ఆ గుండె
కూడా బీడు పారిపోయే...
పచ్చని చెట్లన్ని ఆకులు రాలి
మోడువారిపాయె..
గొడ్డు గోదా నాలుకలెండి
దాహానికి తపించి పోయే..
ఏరువాక సాగె కాలంలో
చేతిలో హలం పట్టి పొలం దున్నాలని
ఎదురు చూపు
మబ్బులు నల్లబడి
వర్షాలు గుమ్మరించాలని
రైతన్న మోములో చిరునవ్వులు
చిందించాలని
ప్రకృతి మాతను వేడుకొని ఆకలి కేకలు
వినబడక ముందే పొలాలు పచ్చబడి
పంటచేతికి రావాలని
ఇంటింటా ఆనందం ఉప్పొంగాలని
వానదేవుడు కరుణించాలని
భగవంతున్నివేడుకుందాం

రచన:- భారతి పెద్దపల్లి

# తెలంగాణలో సార్ గడువు పొడిగించాలి




తెలంగాణ లో SIR గడువు పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి నీ కలిసిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బలమురి వెంకట్ ,ఎమ్మెల్యేలు శ్రీ గణేష్ ,నవీన్ యాదవ్, డిసిసి అధ్యక్షులు దీపక్ జాన్, మోత రోహిత్, రాజేష్ టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేటర్ కమిటీ చైర్మన్, ఇతర ముఖ్య నేతలు.

మంత్రి పొన్నం ప్రభాకర్

ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యంగా హైదరాబాద్ జిల్లాలో 15 శాసన సభ నియోజకవర్గాల్లో నత్తనడకన సాగుతుంది..హైదరాబాద్ జిల్లాలో సగటున 21 శాతం ఓటరు సవరణ ప్రక్రియ పుట్టినది..10 రోజులు సమయం మాత్రమే ఉంది.. దానిని పొడిగించాలని కోరాం..హైదరాబాద్ జిల్లా మంత్రిగా మా ఎమ్మెల్సీలు ,ఎమ్మెల్యేలు , డిసిసి అధ్యక్షులు ఎన్నికల కమిషన్ ను కలిసినం..హైదరాబాద్ కేంద్రంగా 4500 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయి..అర్బన్ లో ఓటరు సవరణ సరిగా జరగడం లేదు..హైదరాబాద్ లో విద్యార్థుల భాగస్వామ్యం తీసుకోవాలని కోరాం..దీశ్రీశీ లు ఇళ్లలోకి రావడం లేదు..ఫారం లు సరిగా ఇవ్వడం లేదని పిర్యాదులు వస్తున్నాయి..రాష్ట్ర వ్యాప్తంగా blo లకు ఎలాంటి సమస్య లేకుండా వారి పేమెంట్ కూడా చేశారు..బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఓటు లేని వారికి ప్రభుత్వ పథకాల అర్హత అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా పోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.. 10 రోజులు సమయం సరిపోదు.. అదనంగా గడువు పెంచాలని కోరాం..Blo లు క్షేత్ర స్థాయిలో సమస్యలు వస్తున్నాయి హైదరాబాద్ లో ఇంజినీరింగ్ కాలేజీ లు ,ప్రభుత్వ టీచర్లు , జీహెచ్ ఎంసీ సహకారం తీసుకోవాలని కోరుతున్నాం..హైదరాబాద్ లో మా పార్టీ ఈ 10 రోజులు అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పాం..ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి పార్టీ క్యాడర్ క్రియాశీలంగా పని చేయాలని కోరుతున్నాం..ఓటు లేకపోతే ప్రభుత్వ స్కీమ్ రావని చర్చ జరుగుతుంది..

# పీహెచ్‌డీ స్కాలర్స్, లా కళాశాల విద్యార్థులకు తక్షణమే హాస్టల్ సౌకర్యం కల్పించాలి




శాతవాహన విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాల్లో పరిశోధనలు కొనసాగిస్తున్న పీహెచ్‌డీ స్కాలర్స్‌కు, అలాగే లా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే హాస్టల్ సౌకర్యం కల్పించాలని శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్, పరిశోధక విద్యార్థి చెన్నమల్ల చైతన్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని మారుమూల ప్రాంతాలు మరియు ఇతర జిల్లాల నుంచి వచ్చిన అనేక మంది పరిశోధక విద్యార్థులు, లా కళాశాల విద్యార్థులు వసతి సమస్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల పరిశోధన కార్యక్రమాలు, గ్రంథాలయ వినియోగం, విద్యా కార్యకలాపాల్లో పూర్తి స్థాయిలో పాల్గొనడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ప్రైవేట్ వసతి గృహాల్లో ఉండేందుకు అధిక ఖర్చులు భరించాల్సి వస్తోందని, దీంతో వారి విద్యాభ్యాసం మరియు పరిశోధనపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల, గౌరవనీయులైన శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, పీహెచ్‌డీ స్కాలర్స్‌తో పాటు లా కళాశాల విద్యార్థులకు తక్షణమే హాస్టల్ సౌకర్యం కల్పించి, అవసరమైన వసతి ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల సంక్షేమం, ఉన్నత విద్యాభివృద్ధి మరియు పరిశోధన ప్రోత్సాహం దృష్ట్యా విశ్వవిద్యాలయ యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ సతీష్ కుమార్ సార్ ంబీఏ కాలేజీ ప్రిన్సిపల్ రంగ ప్రసాద్ ఓఎస్డి హరికాన్ సార్ గారు పిహెచ్డి స్కాలర్స్ దీపిక, రమేష్, మహేష్ ,లా కళాశాల విద్యార్థులు శ్యాంసుందర్ రెడ్డి, సాగర్, అరుణ్, అనిల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులు ధిక్కరించి దాడి

**జనసైన్యం సిటి**



చొప్పదండి మండలంలోని కోనేరుపల్లె గ్రామానికి చెందిన కొలపురి తులసమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుటుంబానికి చెందిన సర్వే నంబర్లు 17, 17/_/2, 27, 27/m/m, 27/_, 29, 29/ఏ, 29/_/m , 32, 32/_ భూములకు సంబంధించి హైకోర్టు WP No.18473/2026లో 2026 జూన్ 17న ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు, ఉపసర్పంచ్ అవునూరి తిరుపతి అలియాస్ గజ్జెల తిరుపతి, పంచాయతీ కార్యదర్శి టి. శ్రీనివాస్‌తో పాటు మరికొందరు భూమిని బలవంతంగా ఖాళీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ నెల 13న ఉదయం సుమారు 11.30 గంటలకు తమపై దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో తెలిపారు. గడ్డపారలు, పారలతో బెదిరిస్తూ హత్యాయత్నం చేశారని, అసభ్య పదజాలంతో దూషించి దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో తన కుమారుడు కొలపురి రాజనర్సయ్య తలకు తీవ్ర గాయమై కుప్పకూలగా, తన కాలికి కూడా బలమైన గాయం అయ్యిందన్నారు. వెంటనే 100కు డయల్ చేయడంతో పోలీసులు స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారని, అనంతరం 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు.దాడికి పాల్పడిన వారిగా సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు, ఉపసర్పంచ్ అవునూరి తిరుపతి అలియాస్ గజ్జెల తిరుపతి, మొగిలిపాలెం అంజయ్య, పోరండ్ల చంద్రయ్య, కనుకట్ల నర్సయ్య, బత్తిని ఎల్లయ్య, కనుకట్ల పవన్, గజ్జెల గోపాల్, గూడ రామేశ్వర్ రెడ్డి, కనుకట్ల నాగలక్ష్మి, గజ్జెల శాంతమ్మతో పాటు మరికొందరిని ఫిర్యాదులో పేర్కొన్నారు.నిందితులపై హత్యాయత్నం సహా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉన్నందున పోలీసు రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితురాలు ఫిర్యాదులో కోరారు.

# తెలంగాణ సర్కారుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం మర్మమేమిటి?





**వడ్డేపల్లి మల్లేశం**

**ఉచిత పథకాల చట్టబద్ధతపై ఆక్షేపనే కాదు ప్రజాధనం దుర్వినియోగం అనేది అంతరార్థం. ఒక అడుగు ముందుకేసి విద్యా వైద్యం మరిచినందుకు అక్షింతలు వేయాల్సిందే.**

పలు సందర్భాలలో న్యాయవ్యవస్థ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఉచిత పథకాలు తాయిలాలు, వాగ్దానాలు, ప్రలోభాలపైన ఆగ్రహం వ్యక్తం చేసి అక్షింతలు వేసిన సంగతి తెలుసు. అంతేకాదు ప్రజలందరికీ చెందిన ఉమ్మడి ఆస్తి సంపదను కొన్ని వర్గాలకు మాత్రమే అప్పనంగా కట్టబెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని కూడా వ్యతిరేకించినది .ఇందులో ప్రభుత్వ పథకాల అమలులో చట్టబద్ధతను ప్రశ్నించిన సందర్భాలు ప్రభుత్వ ఒంటెద్దు పోకడ పైన కూడా ఎన్నోసార్లు ఆగ్రహం వ్యక్తం చేసినది. అయినా ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్లు త మను కాదన్నట్లు వ్యవహరిస్తున్నాయి అంటే పాలకుల స్వార్థ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు పాలనలో ఉండవని అర్థం. జూలై 8, 2026 రోజున తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాల అమలుపై వాటి చట్టబద్ధతపై గౌరవ న్యాయవాది వే సిన పిటి షన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చట్టసభల ఆమోదం లేకుండా కేవలం ఉత్తర్వుల ద్వారా మాత్రమే అమలు చేస్తున్న ఈ పథకాలు ఎలా చట్టబద్ధమవుతాయని. సభల ఆమో దం లేనప్పుడు ఖర్చు చేసే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిది అని సర్కారును సూటిగా ప్రశ్నించిన తీరు అనేక ప్రశ్నలకు సందేహాలకు తా విస్తున్నది.

చట్టసభల ఆమోదం లేకుండా ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడాన్ని రాజ్యాంగంలోని 245, 2 46 అధికరణలు వ్యతిరేకిస్తున్నాయని ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందికే వస్తుందని ఆ న్యాయవాది ఆక్షేపించడం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది. ప్రజాధనాన్ని ఖర్చు చేయాలంటే చట్టసభల, మంత్రివర్గ ఆమోదం తప్పనిసరి అవసరమైతే ప్రతిపక్షాలను కూడా సంప్రదించడం ద్వారా ఏకాభిప్రాయాన్ని సాధించవలసి ఉంటుంది. కానీ ప్రజాస్వామ్యం ముసుగులో కొనసాగుతున్న పాలనలో ఏకపక్షంగా వ్యవహరించడం కేంద్రం నుండి రాష్ట్రాల వరకు అందరికీ రివాజు గా మారిపో ది.

అంతేకాదు ప్రభుత్వాలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పలు సందర్భాలలో పెట్టుబడుదారులు కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ నిధులను అప్పనంగా కట్టబెడుతూ వాళ్ళు చేసిన అప్పులను సైతం మాఫీ చేస్తున్న సందర్భాలను గమనిస్తే పాలకులు ఎటువైపో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వాలు ప్రజలకు ప్రత్యక్షంగా దోహదపడే కార్యక్రమాలకు కాకుండా ఆకర్షణ పథకాలకే ప్రాధాన్యత ఇస్తే వాళ్ల జీవితాలు ఎలా మారుతాయి? మానవాభివృద్ధి సాధించాలంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంతోపాటు విద్యా వైద్యాన్ని ప్రభుత్వ రంగంలోనే మరింత నాణ్యతగా అందించగలిగితే ఆ పునాది పైన ప్రజలు మెరుగైన జీవితం గడపడానికి ఆస్కారం ఉంటుంది. కానీ పెళ్లి చేసుకుంటే, సంతానం అయితే, అన్నింటికి ఆకర్షణ ప తకాలను ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలను సోమరిపోతులను చేసినట్టే అనేది ఇందులోని అంతరార్థం. ప్రజలకు పని కల్పించడం ద్వారా సంపాదన సృష్టించగలగాలి, ఉత్పత్తులను పెంచాలి, తద్వారా ప్రజలలో కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా మాత్రమే ప్రజలకు మెరుగైన జీవితాన్ని ఇవ్వవచ్చు తద్వారా సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. కానీ ఎంతకాలం ఈ ప్రచారాలు, ఆర్భాటాలు, ఆకర్షణ పథకాలతో ప్రజా జీవితాలను మార్చలేరు అనేది ఇక్కడ న్యాయవాది వాదన.

చట్టబద్ధత లేకపోవడం ఒక నేరమైతే ఇష్టా రాజ్యాంగ ప్రజాధనాన్ని పంపిణీ చేయడం మరొక నేరం. తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించిన తీరు భవిష్యత్తులో పాలకులకు గుణపాఠం కావాలని కోరుకుందాం.

## హైకోర్టు కీలక వ్యాఖ్యలు

మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె అన్నట్లుగా మౌలికమైనటువంటి అంశాలకు నిధులు లేకపోగా పేదరికం, నిరుద్యోగము,ఆకలి చావులు, ఆత్మహత్యలు ఇంకా కొనసాగుతూ ఉంటే వాటిని విస్మరించి ప్రభుత్వ గుర్తింపు కోసం ఉచితాలు ప్రకటించి అమలు చేస్తే ఎంతటి దుస్థితి దాపరించుతుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. దేశంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడానికి ఇలాంటి ప తకాల యొక్క ఒంటెద్దు పోకడయే కారణమని ఇప్పటికీ పాలకులు గుర్తించకపోతే ఎలా? ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ హైకోర్టు ఈ కేసును విచారిస్తున్న న్యాయమూర్తి గారు ప్రభుత్వాన్ని అడిగిన పలు ప్రశ్నలు తలదించుకునేలా ఉన్నాయి. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి నిధులు లేవు, వాళ్లకు ఇవ్వవలసిన బకాయిలకు ఏళ్లు గడుస్తున్నాయి, ఉద్యోగ విరమణ చేసి ఏళ్ళు గడిచినా పె న్షన్ రావడం లేదు, కాంట్రాక్టర్లు మాజీ సర్పంచులు చేసిన ఖర్చులకు ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదు, విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ అనేది సరిగా అమలు కావడం లేదు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు జరగలేదు. మరొకవైపు రాష్ట్రం అప్పుల్లో ఉంది ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములను అమ్మడంతో ప్రజా సంపద ఆవిరైపోతున్నది. ఈ పరిస్థితులలో ఉచిత పథకాలు అమలు అవసరమా? అని ప్రభుత్వం యొక్క దుర్వినియోగం పైన హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది అంటే పరిపాలనలోని డొల్లతనాన్ని, పాలనలోని అవకతవకలను అవినీతిని ప్రశ్నించినట్లే కదా! ఒక కేసు విచారణ సందర్భంగా జరిగిన ఈ చర్చ ప్రస్తావన వ్యవస్థలోని లోపాలను, పాలనా వైఫల్యాలను, ప్రజా సంపద దుర్విని యోగా న్ని మనకు కళ్ళ ముందుంచినట్లు అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

## హైకోర్టుకు విజ్ఞప్తి

పలు సందర్భాలతో పాటు ఈ కేసు విచారణ సందర్భంగా ప్రభుత్వం యొక్క వైఫల్యాన్ని త ప్పిదాలను నిధుల దుర్వినియోగాన్ని ఎండగట్టిన తీరు ఉన్నతమైనది. ఇదే సందర్భంలో వ్యక్తి అభివృద్ధి వికాసానికి, సమాజం మనగడకు, సమ సమాజ స్థాపనకు ఆధార భూతమైనటువంటి విద్యా వైద్యం వంటి రెండు రంగాలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించడం ద్వారా కోట్లాది పేద ప్రజలకు మెరుగైన జీవితాన్ని ఇవ్వవచ్చు అనే విషయంలో జోక్యం చేసుకొని ప్రభుత్వాన్ని ఆదేశిస్తే గౌరవ న్యాయమూర్తులు మెరుగైన జీవితాన్ని పేదలకు ప్రసాదించిన వాళ్ళు అవుతారు. మీరు మరింత లోతుగా పరిశీలిస్తే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి రెండు పథకాలు మాత్రమే కాదు అనేక పథకాల ద్వారా ఎన్ని కోట్ల రూపాయలు వృధా అవుతున్నాయో మరింత మీ దృష్టికి వస్తుంది ప్రభుత్వ అవినీతి వెల్లడవుతుంది .గత ప్రభుత్వం పైన ఈ ప్రభుత్వం చేసిన ఆరోపణలు విచారణలు నామమాత్రంగానే మిగిలిపోతే భవిష్యత్తు క్షమించదు కదా! అలాంటి కేసులపైన సత్వ రం విచారణ పూర్తి చేయడం ద్వారా దోషులకు శిక్ష పడితే మీ తీర్పులు చరిత్రలో నిలిచిపోతాయి. లేదా మధ్యతరగతి వర్గాలు దోపిడీ పీడనకు గురవుతున్న వాళ్లకు మీరు ఎంతో మేలు చేసిన వాళ్ళు అవుతారు. మీరు ఇచ్చిన ఈ తీర్పు చిరస్థాయిగా నిలిచిపోవాలంటే దానికి మరింత ప్రయోజనం చేకూరాలంటే విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలోనే నాణ్యమైన స్థాయిలో ప్రజలకు అందించాలని పాలనా వ్యవస్థను మీరు ఆదేశించడమే మాకు కొండంత బలం. స్వయం ప్రతిపత్తి గల న్యాయవ్యవస్థ ఈ దేశంలో ప్రజల పక్షాన తీసుకున్న అనేక చారిత్రాత్మక నిర్ణయాలలో ఇది కూడా మిగిలిపోవాలని, పాలకుల ఎన్నో వికృత చేష్టలకు అడ్డుకట్ట వేయాలని గౌరవంగా కోరుకుంటున్నది ప్రజానీకం.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి బ్రెయిన్ జిమ్ మరియు అర్థమెటిక్ పోటీలో బంగారు పతకం




**జనసైన్యం సిటి**

విద్యార్థులకు పోటీతత్వాన్ని అలవర్చానని మరియు వివిధ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజంలో ఉత్తమ స్థానాలను కైవసం చేసుకోవడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు పాఠశాల చెందినటువంటి విద్యార్థినికి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో బంగారు పతకం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ అంశాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా వాటి పట్ల ఆసక్తి పెరుగుతుందని మరియు పోటీలను పాల్గొనడానికి అర్హత సాధిస్తరని వారు చెప్పారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడంలో ఎస్ఐపి వారు సఫలీకృతులు అయినారని మరియు ఎన్నో కార్యక్రమాల నిర్వహణ ద్వారా వారు నీటికి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా ఉన్నారని వారు చెప్పారు పాఠశాల చెందినటువంటి ఈ.అన్విత, 8వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం మరియు ట్రోఫీ గెలుచుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్షిప్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ.




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్షిప్-2026 వాల్ పోస్టర్‌ను మంగళవారం జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెస్ మేధో వికాసానికి దోహదపడే అత్యుత్తమ క్రీడ అని, ఇలాంటి జాతీయ స్థాయి టోర్నమెంట్ల నిర్వహణ ద్వారా జిల్లాలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ, రెండు రోజులపాటు జరిగే ఈ జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. విజేతలకు మొత్తం రూ.1,25,000 నగదు బహుమతులు, ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు నాగరాజు, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు సృజన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి




**జనసైన్యం సిటి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ లో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను మంగళవారం.. అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులను చిన్న చిన్న భాగాలుగా విభజించి పూర్తిచేయాలని సూచించారు. నిర్మాణ పరిసరాలను కలియ తిరుగుతూ సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాల్ టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి విమానాశ్రయాన్ని పక్కన పెట్టడం అన్యాయం

**జనసైన్యం సిటి**



కేంద్ర ప్రభుత్వం ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలపై ముందుకు వెళ్తూ, ముందంజలో ఉన్న పెద్దపల్లి విమానాశ్రయ ప్రతిపాదనను వాయిదా వేయడం పట్ల పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పలు సందర్భాల్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసి పెద్దపల్లి విమానాశ్రయాన్ని అత్యవసరంగా ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. ఉడాన్ (UDAN) పథకం కింద పెద్దపల్లికి విమానాశ్రయాన్ని మంజూరు చేయాలని పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన హామీ లేదా సానుకూల నిర్ణయం రాలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రాంతంలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో ఉండటంతో పాటు, పారిశ్రామిక మరియు వ్యాపార కార్యకలాపాలు విస్తృతంగా జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో విమానాశ్రయానికి గణనీయమైన ప్రయాణికుల డిమాండ్‌తో పాటు ఆదాయ అవకాశాలు కూడా ఉన్నాయని ఆయన వివరించారు. అయినప్పటికీ రాజకీయ కారణాలతో పెద్దపల్లి విమానాశ్రయ ప్రతిపాదనను పక్కన పెట్టడం విచారకరమని విమర్శించారు. పెద్దపల్లి ప్రజల న్యాయమైన హక్కు కోసం పార్లమెంట్‌లో ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించి, అవసరమైతే ఉద్యమం చేపట్టి విమానాశ్రయాన్ని సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రజల అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం విమానాశ్రయం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ డిమాండ్‌కు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెద్దపల్లి విమానాశ్రయానికి తక్షణమే ఆమోదం ఇవ్వాలని ఆయన కోరారు.

## విద్యార్థి పోరుతో దద్దరిల్లిన సచివాలయం




రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన “చలో సెక్రటేరియట్” ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వందలాది మంది విద్యార్థులు, నాయకులు సచివాలయం వైపు దూసుకువెళ్లడంతో సెక్రటేరియట్ పరిసర ప్రాంతాలు విద్యార్థి పోరాట నినాదాలతో దద్దరిల్లాయి. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులను పోలీసులు అన్యాయంగా అడ్డుకుని, బలవంతంగా అరెస్టు చేయడాన్ని విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

పోలీసులతో తీవ్ర తోపులాట – ఉద్రిక్తత

సచివాలయం సమీపంలోకి చేరుకున్న విద్యార్థి నాయకులను పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థి నాయకులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు విద్యార్థులను ఈడ్చుకెళ్తూ, బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు. ఈ తోపులాటలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో వామపక్ష విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్ట్ చేయగా అనేక జిల్లాల నుండి పోలీసుల నిర్బంధాన్ని తప్పించుకొని పలువురు నాయకులు హైదరాబాద్ చేరుకొని చలో సచివాలయం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ...కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్(AISF రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి )దామెర కిరణ్, అశోక్ రెడ్డి (SFI రాష్ట్ర ఉపాధ్యక్షులు)పల్లె మురళి (ూ×ఖీఱూ రాష్ట్ర అధ్యక్షుడు)బోనగిరి మధుకర్ (PDSU రాష్ట్ర ఉపాధ్యక్షుడు)సన్నీ గౌడ్ (AISB రాష్ట్ర నాయకుడు)ఆడేపు రవి కుమార్ (AIPSU రాష్ట్ర సహాయ కార్యదర్శి) వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్స్ రాక చదువులకు దూరమవుతున్నారు. కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, గొంతు నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గం. అరెస్టులతో మా ఉద్యమాలను ఆపలేరు. వెంటనే 11 వేల కోట్ల బకాయిలన్నింటినీ ఏకకాలంలో విడుదల చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఉద్యమాలకు పిలుపునిస్తాం. అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ వర్ధన్ రెడ్డి,అన్వర్,చైతన్య యాదవ్,మురళి కృష్ణ, శరత్,పార్థసారథి, శేఖర్,నరేష్,శాంతి కుమార్,అనిల్,ఎస్ఎఫ్ఐ నాయకులు లెనిన్ గువేరా,శంకర్, పవన్,నాగరాజు,శ్రీకాంత్,పిడి ఎస్యు సంఘాల నాయకులు రానా ప్రతాప్ బి శ్రీకాంత్,మస్తాన్, AIFDS కుమార్, ూ×ఖీఱూఖ జి. పరమేశ్,రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ధర్మపురి పుష్కర ఘాట్లను పరిశీలించిన మంత్రి

**జనసైన్యం సిటి**



2027 గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ధర్మపురి గోదావరి పుష్కర ఘాట్లను దేవాదాయశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన మంత్రి, పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పుష్కరాలకు సంబంధించిన అన్ని ప్రాంతాల్లో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ధర్మపురిలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బైపాస్ రోడ్లు, స్నాన ఘాట్లు, టాయిలెట్లు, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, భద్రత వంటి అన్ని మౌలిక సదుపాయాలను అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాల అభివృద్ధికి తొలి విడతలో రూ.117 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. అదేవిధంగా ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను తొలి విడతలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం అదనంగా రూ.50 కోట్ల నిధులను ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని, భక్తులకు అవసరమైన ప్రతి సౌకర్యాన్ని కల్పించడంలో ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచేలా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో దేవాదాయశాఖ, ఇరిగేషన్, రోడ్లు-భవనాలు, పోలీసు, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొని, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రికి వివరాలు అందించారు.

## అబాకస్ పోటీల్లో రాష్ట్ర స్థాయి విజేతలుగా బ్లూ బెల్స్ హైస్కూల్ విద్యార్థులు



**జనసైన్యం సిటి**
కరీంనగర్ నగరంలోని హనుమాన్‌నగర్‌లో ఉన్న బ్లూ బెల్స్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. 2026 జూలై 12న హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి లెవల్--3 SIP అబాకస్ పోటీల్లో మా పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థిని కె. విహారి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం (State First) సాధించి అపూర్వ విజయాన్ని అందుకుంది. ఈ పోటీల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొనగా, వినూత్న అద్భుత ప్రతిభ కనబరిచి ఈ ఘనతను సాధించింది. అదే విధంగా, 8వ తరగతి విద్యార్థి కె. వినూత్న కూడా తెలంగాణ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో తృతీయ స్థానం (State Third) సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జంగా సునీత మనోహర్ రెడ్డి విజేతలను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన అబాకస్ శిక్షకులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఈ విజయంతో బ్లూ బెల్స్ హైస్కూల్ విద్యార్థులు విద్యతో పాటు మేధో వికాస కార్యక్రమాల్లోనూ ముందంజలో ఉన్నారని మరోసారి నిరూపించారని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగ కార్యక్రమం



**జనసైన్యం సిటి**
రామడుగు మండలం గోపాలరావుపేట్ గ్రామంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ సీనియర్ నాయకులు సీపేల్లి వెంకటేష్ గారి ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ హాజరై టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ కవితక్క నాయకత్వంలో ప్రజలకు ఉచిత విద్య ,ఉచిత వైద్యం, రైతే రాజు నియామకాలు, సామాజిక తెలంగాణనే లక్ష్యంగా పాంచ జన్య పథకాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే నాయకురాలు కవితక్క గారు అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసే ఏకైక నాయకురాలు ఎవరైనా ఉన్నారంటే అది కవితక్క గారే అని అన్నారు. బీసీ నినాదాన్ని ఎత్తుకున్న నాయకురాలు కవితక్క గారే అని వారు అన్నారు. రేపు కవితక్క గారి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వస్తే సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుందని వారు అన్నారు. ఈనెల 20వ తారీకున రామగుండంలోని సింగరేణి కార్మికుల కోసం కవితక్క తలపెట్టే నిరాహార దీక్షలో తెలంగాణ రక్షణ సేన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చోప్పదండి నియోజకవర్గ ఇంచార్జి ఉజిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, సీనియర్ నాయకులు గుండేటి తిరుపతి, పిట్టల సత్యం, గాలి పెల్లి రత్నాకర చారి, బీసీ విభాగశీ అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, సీనియర్ నాయకులు మానకోండూర్ ఇంచార్జి బుడిగె పరుశురాం గౌడ్, బాసవేణి రాజేందర్, రవి శంకర్ బాబు రాజు శ్రీకాంత్ రవి శంకరయ్య స్వామి మదు తిరుపతి శేఖర్ రాజు రాజు మల్లయ్య సుదాకర్ మధు మహిళా నాయకురాలు ధ్యావ శారద,లు పాల్గొన్నారు..

## శనిగరం గ్రామంలో హెల్త్ క్యాంపు

సిద్దిపేట జిల్లా కోహెడ మండల్ శనిగరం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో సన్రైజ్ సూపర్ స్పెషాలిటీ వారి సౌజన్యంతో క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ప్రజల ఆరోగ్యమే ఉద్దేశంతో హెల్త్ క్యాంపు నిర్వహించి శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి బీపీ షుగర్ మరియు అవసరమైన వారికి ఈసీజీ చేయడం జరుగుతుంది సన్రైజ్ హాస్పిటల్ వారు ఎంతో ఓపికతో గ్రామంలో ని వారికి అనగా 680 మందికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది బాల వికాస వారు ఈ విధంగా పేద ప్రజలను ఉద్దేశించి దాదాపు 150 గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి వారికి మంచి ఆరోగ్యాన్ని అందిస్తున్నారు అదేవిధంగా బాలవికాస 8 రాష్ట్రాలలో అన్ని రంగాలలో మహిళా ప్రోగ్రామ్స్ చేస్తూ అందరికీ అవగాహన కల్పిస్తూ చైతన్యవంతుల్ని చేయడమే బాల వికాస ఉద్దేశం గ్రామస్తులకు 680 మందికి మందుల విలువ 50000 ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సన్రైజ్ హాస్పిటల్ ఇన్చార్జ్ కొత్తూరు రాజేందర్ క్యాంపు కోఆర్డినేటర్ శాతం సతీష్ ఏ రమణి డాక్టర్ వినయ్ బాల వికాస కోఆర్డినేటర్స్ వి సుజాత ఓ వనిత గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు పాల్గొనడం జరిగింది..




## సామాన్యులకు వీఐపీ లకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు..




2027 లో జరిగే గోదావరి పుష్కరాలకు వచ్చే సామాన్య ప్రజలకు, వీఐపీ లకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం ధర్మపురి లో పుష్కర ఏర్పాట్లపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తోపాటు వివిధ శాఖల అధికారులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు దేవాలయాల అభివృద్ధి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి వివరించారు.
ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాల అభివృద్ధికి రూ. 117 కోట్లు కేటాయించారని మంత్రి వివరించారు. ధర్మపురిలో శ్రీ ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధితో పాటు వీఐపీ ఘాట్ల నిర్మాణం చేయనున్నట్లు మంత్రి వివరించారు. అదేవిధంగా కోటిలింగాల దేవస్థానం అభివృద్ధితో వెల్గటూరు ప్రధాన రహదారి నుండి కోటిలింగాల వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మపురిలోని అమ్మ ఫంక్షన్ హాల్ నుండి రాజారం రోడ్డు వరకు ప్రత్యేక రహదారి నిర్మాణం కోరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ధర్మపురిలో పుష్కరాల పనుల కోరకు మరో 60 కోట్ల రూపాయల నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు మంత్రి తెలిపారు.
రాష్ట్రంలోని ఆలయాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. బాసర, భద్రాచలం, కాళేశ్వరం ఆలయాలకు మాస్టర్ ప్లాన్ తో టెంపుల్ సిటీగా తీర్చిదిద్దే కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారు ఇప్పటికీ పనులు చేపట్టారని అన్నారు. రానున్న రోజుల్లో ధర్మపురి మాస్టర్ ప్లాన్ టెంపుల్ సిటీ నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి వివరించారు. అంతకుముందు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ తో పాటు దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పనిచేస్తున్న పూజారుల వేతనాల పెంపు పత్రాలను ఈ సందర్భంగా వారికి అందజేశారు.
ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ తోపాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలేశ్వరంలో టిఆర్ఎస్ చేసిన పాపమే రైతుల పాలిట శాపం అయింది

**జనసైన్యం సిటి**
మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యస్పదం పువ్వుల్లో పెట్టి మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు తెలంగాణ రైతంగాని నట్టేట ముంచింది టిఆర్ఎస్ ప్రభుత్వమే... కేవలం 27 వేల కోట్లతో కాలేశ్వరం నిర్మిస్తామని చెప్పి లక్ష నలభై వేల కోట్లు కాలేశ్వరం ప్రాజెక్టు పై కుమ్మరించి కేవలం అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం కక్కుర్తి పడి నాసిరకం పనులతో కాలేశ్వరాన్ని ముంచేసింది... ఇప్పుడు అదే టిఆర్ఎస్ ప్రభుత్వం లో పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి, మాజీ రాష్ట్ర మంత్రులు కాలేశ్వరం కామదేనువని కాలేశ్వరం అక్షయపాత్ర అని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తూ రైతన్నలను రెచ్చగొడుతున్నారు... కాంగ్రెస్ పార్టీ హాయంలో నిర్మించిన ప్రాజెక్టులన్ని ఇప్పటికీ చెక్కుచెదరకుండా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బాక్రానంగల్ ప్రాజెక్ట్, శ్రీశైలం ప్రాజెక్టులు ఎంతో అద్భుతంగా అత్యున్నతమైన గా రైతుల పట్ల వ్యవసాయానికి నిరంతరం నీరు అందిస్తుంటే , కేవలం ఒకే ఒక ప్రాజెక్టు కాలేశ్వరం కట్టామని చెప్పుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వం సాంకేతిక లోపంతో నిర్మించడమే కాకుండా అత్యుత్సాహంతో పిచ్చి ప్రేలాపనలతో రైతులను రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు ఇది సిగ్గుచేటు కేటీఆర్... ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు ఉచిత కరెంటు రైతు రుణమాఫీ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రైతు సంక్షేమ ప్రభుత్వముగా ప్రజాపాలన అందిస్తున్న మాట నిజం కాదా కేటీఆర్ గారు... సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ వ్యభిచారం చేస్తున్న మీరు ఇలానే ప్రవర్తిస్తే ని కార్స్ అయిన కాంగ్రెస్ పార్టీ సైనిక్యులుగా మేము సహించేది లేదు



## ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**జనసైన్యం సిటి**
ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, విధులకు డుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.
మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఎం ఇల్లందకుంట మండలం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించిన అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ ఎడ్యుకేటర్ ఫార్మసిస్ట్, అటెండర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఆసుపత్రి నిర్వహణ, పరిశు భ్రత, మందుల పంపిణీ వంటి సేవలు ప్రభావితమవుతున్నాయని అన్నారు.
ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ విధులకు డుమ్మా కొడుతూ, ఆసుపత్రి పని నిమిత్తం పై అధికారుల వద్దకు వెళుతున్నట్లు ఆసుపత్రి వర్గాలకు చెబుతుండడం హాస్యాస్పదం. లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, డ్యూటీ కి డుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్.సొంత పనులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సమయం కేటాయిస్తున్నారని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయన్నారు. ఈ మెడికల్ ఆఫీసర్ కు పై అధికారుల అండదండలు కూడా పుష్కలంగా ఉన్నాయని స్థానికులు బాహాటంగా చర్చించుకుంటున్నారు.
దీంతో మెడికల్ ఆఫీసర్ లేని లోటును పల్లె దావకాన ఇన్చార్జి డాక్టర్ భర్తీ చేస్తున్నారన్నారు. మెడికల్ ఆఫీసర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను డిమాండ్ చేశారు.అదేవిధంగా, ఆరోగ్య కేంద్రంలో అవసరమైన టాబ్లెట్లు, ఇతర అత్యవసర మందులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు బయట మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీపీ మాత్రలు, ఇన్సులిన్ లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు.పేషంట్ల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న నర్సులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూనియర్ అసిస్టెంట్ ఇతర సిబ్బంది మధ్యాహ్నం 12 గంటలైనా ఆసుపత్రికి రాలేదని సమయపాలన




పాటించని సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో చికిత్స కోసం వచ్చే రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే ప్రధాన వైద్య ఆధారమని, ప్రభుత్వం వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి, అవసరమైన మందులను సమృద్ధిగా అందుబాటులో ఉంచడంతో పాటు, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రత మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మిల్కూరి వాసుదేవరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము, తిప్పర బోయిన శ్రీకాంత్, కొత్తూరు మల్లయ్య, రావుల రమేష్, నరేష్, సంపత్, పాల్గొన్నారు.

# గోమాత సంరక్షణ మనందరి బాధ్యత



**జనసైన్యం సిటి**

హిందూ సమాజంలో గోమాతను అత్యంత పవిత్రమైన జంతువుగా, కామధేనువుగా కొలవడం అనాదిగా ఆచారంగా వస్తోందని, మానవ జాతితో సంబంధాన్ని పెనవేసుకున్న గోవును రక్షించేందుకు అందరం కలిసి కృషి చేయాలని బొమ్మకల్ బైపాస్ సమీపాన మాదవ సేవా సమితి ప్రాంగణంలో నెలకొల్పిన కామధేను గో విజ్ఞాన కేంద్రం కార్యదర్శి లయన్ కె రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ రోజు కామధేను గో విజ్ఞాన కేంద్రంలో శాతవాహన లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన "గోమాత ప్రశంసా దినోత్సవం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ బొమ్మకల్ ప్రాంతంలో నెలకొల్పిన కామధేను గో విజ్ఞాన కేంద్రంలో దాదాపు 100 వరకు గోవులు ఉన్నాయని, వీటి సంరక్షణ బాధ్యతలను నిర్వహణ కమిటీ చూస్తున్నదని, హిందూ బంధువులు గోశాలను సందర్శించవచ్చని అన్నారు. గోమాత దయతో పాలు, పాల ఉత్పత్తులు, ఎరువు, ఔషధాలు, ఇతర గో ఆధారిత ఉత్పత్తులు లాంటివి ఎన్నో ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. గో వధను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. ప్రతి మాసం అమావాస్య రోజు నిర్వహించే గో యజ్ఞం, గోమాత పూజను చేసిన లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అమెరికా లాంటి రాష్ట్రాల్లో కూడా గోమాత రక్షణకు చర్యలు తీసుకుంటున్నారని, దీనిలో భాగంగా ప్రతి ఏటా గోమాత ప్రశంసా దినోత్సవం కూడా పాశ్చాత్య దేశాలు పాటించడం ఆహ్వానించదగిన పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఎం మహేందర్, ఉపాధ్యక్షులు లయన్ డాక్టర్ వి శ్రీనివాస్, కార్యదర్శి లయన్ ఎన్ వేణుగోపాల్, లయన్ పి సురేందర్‌లు పాల్గొని గోవులను దానా అందజేశారు.

# ఖాజీపూర్ లో ఇసుక క్వారీని రద్దు చేయాలని గ్రామస్థుల ధర్నా



**జనసైన్యం సిటి**

కొత్తపల్లి రూరల్ మండలం ఖాజీపూర్ గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీ వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ క్వారీని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి అంజనీ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. క్వారీ వద్దే బైఠాయించి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్వారీ కార్యకలాపాల వల్ల వెలువడుతున్న ధూళితో గ్రామాల్లోని ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. నిత్యం వందలాది ఇసుక లారీలు తిరగడంతో గ్రామంలోని రోడ్లు పూర్తిగా పాడయ్యాయని, దీనివల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అడ్డగోలుగా ఇసుకను తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, దీనివల్ల వ్యవసాయం, తాగునీటికి ఇబ్బందులు కలుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రింబవళ్లు జరుగుతున్న ఇసుక తరలింపు వల్ల గ్రామస్థుల భద్రతకు ముప్పు వాటిల్లుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోమటిరెడ్డి అంజనీ కుమార్ మాట్లాడుతూ "గ్రామ ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా క్వారీని కొనసాగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గ్రామ అవసరాలకు, కనీసం ప్రభుత్వ అవసరాలకు కూడా ఇసుకను ఇవ్వకుండా క్వారీ నిర్వాహకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా గ్రామంలో భూగర్భ జలాలు అడగండి పోతున్నాయని, స్థానికుల ఆరోగ్యం, జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ క్వారీని రద్దు చేయాలనీ లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం" అని ఆయన హెచ్చరించారు..క్వారీ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేసి, ఉన్నతాధికారుల బృందంతో విచారణ జరిపించాలని, గ్రామానికి శాశ్వత పరిష్కారం చూపాలంటూ గ్రామస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభం సమస్యను వెంటనే పరిష్కరించాలి




భగత్ నగర్ స్థానిక కాలనీలో కరెంటు పోల్ (విద్యుత్ స్తంభం) సమస్యతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ నివాసులు.. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల సమస్యపై ఆయన తక్షణమే స్పందించారు. సమాచారం అందిన వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్న ఆయన.. కరెంటు పోల్ వల్ల తలెత్తుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. అనంతరం కరెంట్ అధికారులతో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం, అసౌకర్యం కలగకుండా ఆ కరెంటు పోల్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు,కరెంట్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు....

# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు



**జనసైన్యం సిటి**

నగరంలోని నల్లా కనెక్షన్ల మంజూరు, ఫీజుల వసూళ్లు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఈరోజు పత్రికలో ప్రచురితమైన కథనాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తీవ్రంగా పరిగణించారు. ఈ నేపథ్యంలో మేయర్ అధ్యక్షతన సంబంధిత ఇంజినీరింగ్, వాటర్ సప్లై, అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నల్లా కనెక్షన్ల దరఖాస్తుల స్థితి, పెండింగ్ ఫైల్స్, ఫీజుల వసూళ్లు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, పనుల పురోగతిపై సవివరంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం లేదా అవకతవకలు జరిగినా వాటిని ఏమాత్రం ఉపేక్షించబోమన్నారు. నల్లా కనెక్షన్ల మంజూరు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా సేవలు అందించాలని సూచించారు. ఇకపై పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం లేదా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అధికారులపై షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తప్పవని మేయర్ స్పష్టం చేశారు. అలాగే నల్లా కనెక్షన్లు, తాగునీటి సరఫరా లేదా మున్సిపల్ సేవలకు సంబంధించి ఎవరైనా అనవసరంగా ఇబ్బందులకు గురిచేసినా, ఆలస్యం చేసినా లేదా అక్రమంగా డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో లేదా సంబంధిత అధికారులకు నేరుగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందిన ప్రతి ఫిర్యాదుపై తక్షణమే విచారణ జరిపి, నిజానిజాలు నిర్ధారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లి"ప్రజా సేవలో బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనమే మా లక్ష్యం. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం ప్రతి ఉద్యోగి బాధ్యత. ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదు" అని నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో E E లచ్చిరెడ్డి, DE లు శ్రీనివాస్ ఓం ప్రకాష్ వెంకటేశ్వర్లు ఏ లు, ఫీట్టర్ మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# నవోదయే లక్ష్యం... ప్రతి విద్యార్థికీ అవకాశం

## అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే

**జనసైన్యం సిటి**



గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం కల్పించే జేఎన్‌వీఎస్‌టీ-2027 పరీక్షకు జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసి పరీక్ష రాసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు.

జవహర్ నవోదయ విద్యాలయం, చొప్పదండిలో 2027-28 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ఎంపిక పరీక్ష ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో అడిషనల్ కలెక్టర్ మంగళవారం సాయంత్రం తన ఛాంబర్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న సుమారు 11 వేల మంది విద్యార్థులు ఉన్నారని, వారందరూ ఈ ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేలా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించి ఒక్క అర్హ విద్యార్థి కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. అధికారిక వెబ్‌సైట్: https://navodaya.gov.in లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నవోదయ విద్యాలయాలు దేశంలోనే అత్యుత్తమ నివాస పాఠశాలలుగా గుర్తింపు పొందాయని, ఇక్కడ 100 శాతం ఉచిత విద్య, ఉచిత వసతి, భోజన సౌకర్యం, సీబీఎస్ఈ సిలబస్, త్రిభాషా విధానం, ఆధునిక బోధన, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఒత్తిడి లేని విద్యా వాతావరణం, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు ఇది జీవితాన్ని మలిచే అరుదైన అవకాశమని పేర్కొన్నారు. జేఎన్‌వీఎస్‌టీ--2027కు ఆన్‌లైన్ దరఖాస్తులు జూలై 2 నుంచి ప్రారంభమయ్యాయి. జూలై 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబర్ 28, 2026న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. 2026--27 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు. విద్యార్థి చదువుతున్న జిల్లా, నివాస జిల్లా ఒకటే అయి ఉండాలి. »»Enter to Learn... Leave to Serveµ' అనే లక్ష్యంతో పనిచేస్తున్న నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం పొందేందుకు తల్లిదండ్రులు గడువులోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, జెడ్పీ సీఈవో పవన్ కుమార్, డీపీఓ జగదీశ్వర్, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అయాజ్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపల్ కమిషనర్లు కిషన్, మల్లికార్జున్, నాగరాజు చొప్పదండి నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వానిది నిర్లక్ష్య వైఖరి




ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తపస్ (TPUS) ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు ఆయన హాజరై, భారతీయ జనతా పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే గురువులు తమ సమస్యల సాధన కోసం రోడ్డెక్కి ధర్నా చేయాల్సిన పరిస్థితి రావడం శోచనీయం. ఈ పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఉపాధ్యాయులకు సంబంధించిన 6 పెండింగ్ డీఏ (D A)లు, పీఆర్సీ (PRC) తదితర కీలక సమస్యల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి దృష్టి సారించడం లేదు. పాఠశాలల్లో కనీసం చాక్ పీసులు కూడా లేని దుస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల, ఉద్యోగుల సమస్యలను పక్కనపెట్టి కేవలం అధికారం చలాయించడం, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడంపైనే పరమావధిగా పెట్టుకుంది. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామా అని బాధపడే స్థాయికి పాలన దిగజారింది. రోజుకో స్టేట్‌మెంట్, రోజుకో కొత్త కార్యక్రమం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తూ కాలయాపన చేస్తోంది. ప్రభుత్వం తక్షణమే ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు మాని, ప్రజా మరియు ఉద్యోగ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. ఉపాధ్యాయులు మరియు ఇతర అన్ని వర్గాల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కాలపరిమితిని విధించి, వెంటనే వాటిని అమలు చేయాలి. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయులు చేసే ఈ పోరాటానికి బీజేపీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు తిరుపతి రావు,ప్రభాకర్ రావు, తపస్ ఉపాధ్యాయ సంఘం పెద్దలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..